తహశీల్దార్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రస్తుతం స్థానిక మండల తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న జి.లక్ష్మీపతి పదోన్నతి పై పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. లక్ష్మీపతి తహశీల్దార్‌గా రెండేళ్లుగా ఆలమూరులో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదోన్నతులలో భాగంగా ఆయనకు డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి లభించిన విషయం విదితమే. అయితే పదోన్నతులు పొందిన వారందరికీ ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ పోస్టులు కేటాయింపులో భాగంగా లక్ష్మీపతిని పోలవరం ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా (వర రామచంద్రపురం యూనిట్-1) నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం జిఒ విడుదల చేసింది. లక్ష్మీపతిని శనివారం ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జెడ్‌పిటిసి సభ్యుడు తోరాటి సీతామహాలక్ష్మి రాంబాబు తదితరులు అభినందించారు.

వెలవెలబోతున్న పివిఆర్ హైస్కూల్

వివాదాస్పదంగా మారిన స్కూల్ గ్రౌండ్ ?

చందాలు దాతలవి.. పెత్తనం జమిందార్లది

ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ద్రాక్షారామ గ్రామస్తులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

70 సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ వెలవెల పోతోంది. ద్రాక్షారామ పరిసర ప్రాంత విద్యార్థులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో 1953లో ఈ హై స్కూల్‌ను నిర్మించారు. నిర్మాణ సమయంలో దాతలు నాలుగు ఎకరాల భూములు నగదు సహాయం చేయడంతో కాకినాడకు చెందిన పైడా జమిందారులు దీనిని నిర్మించారు. కొన్ని వేల మంది విద్యార్థులు ఇక్కడ విద్యాభ్యాసం చేసి ప్రయోజకులయ్యారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలను, హైస్కూళ్లను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేయడంతో ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ విద్యార్థులను స్థానిక జెడ్‌పి హై స్కూల్ కు తరలించారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను వివిధ ప్రభుత్వ పాఠశాలలకు బదిలీ చేశారు. దీంతో గతఏడాది నుండి హై స్కూల్ మూతపడింది. స్కూల్ మూతపడినప్పటికీ అక్కడ గల స్కూలు నాలుగు ఎకరాల ఆట స్థలంలో గ్రామస్తులు, పలువురు విద్యార్థులు క్రీడా ప్రాంగణంగా ఉపయోగించుకుంటున్నారు. మరికొందరు ఉదయం సాయంత్రం వేళ వ్యాయామాలు, వాకింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హై స్కూల్ యాజమాన్యం ఈ ఆట స్థలంలోకి ఎవరూ రావద్దని గేట్లకు తాళం వేసి లోపలికి ఎవరు వచ్చినా వారిపై చర్యలు చేపట్టాలని వాచ్మెన్ ను ఆదేశించారు. గ్రామస్తుల చందాలతో నిర్మించిన హైస్కూల్ జమీందారులు పెత్తనం అధికం కావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆట స్థలాన్ని పరిసర ప్రాంత విద్యార్థులందరికీ ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని దీనిలో యాజమాన్యం పెత్తనంపై పలువురు విమర్శిస్తున్నారు. వెంటనే గేట్లో ఒక తాళాలు తీసి క్రీడాప్రాంగణం వినియోగించుకునేందుకు అనుమతించాలని కోరుతున్నారు. ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ ను స్థానిక జెడ్‌పి హైస్కూల్లో విలీనం చేసినప్పుడు ఇక్కడ యాజమాన్యం ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ గా నడిపేందుకు అనుమతులు ఇవ్వాలని ప్రైవేట్ పాఠశాలగా దీనిని నిర్వహిస్తామని ప్రభుత్వానికి హామీ పత్రం రాసిచ్చింది. అయితే గత ఏడాది నుంచి హామీని అమలు చేయకపోవడంతో ఈ పాఠశాల మూతబడింది. ఒక విద్యా సంవత్సరం గడిచిపోయిన యాజమాన్యం ప్రభుత్వానికి ఇచ్చిన హామీని నిలుపుకోలేకపోవడంతో భవిష్యత్తులో ఈ పాఠశాల తిరిగి తెరుస్తారా లేదా అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ఇచ్చిన హామీ పత్రం ప్రకారం తిరిగి తెరిచి ప్రైవేట్ పాఠశాలలకు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

గత ఏడాది నుంచి మూతపడ్డ ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్

వివాదాస్పదంగా ఉన్న స్కూల్ గ్రౌండ్ ఇదే..

స్కూల్ గ్రౌండ్‌లో గోడ నిర్మిస్తున్న దృశ్యం

క్రీడా ప్రాంగణం పై చర్చించేందుకు నేడు సమావేశం

ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ గ్రౌండ్ క్రీడా ప్రాంగణంలోకి అనుమతి లేదని యాజ మాన్యం సూచించడంపై న్యాయవాది, వైసిపి నాయకులు మాగాపు అమ్మిరాజు ఖండించారు. క్రీడాకారులకు వాకింగ్ చేసుకునేందుకు ఉపయోగపడుతుందని దీనిలోనికి ప్రవేశం లేదంటూ యాజమాన్యం ఆదేశాలివ్వడం విడ్డూరంగా ఉందన్నారు దీనిపై చర్చించేందుకు గ్రామ ప్రముఖులతో ఆదివారం హైస్కూల్ వద్ద సమావేశం ఏర్పాటు చేశామన్నారు. **-మాగాపు అమ్మిరాజు, వైసిపి నేత**

హైస్కూల్‌ను తెరవాలి

గత ఏడాది నుండి మూతపడ్డ ద్రాక్షారామ పివిఆర్ హైస్కూల్ ని తిరిగి తెరవాలని పరిసర గ్రామాల అందరికి ఎన్నో ఏళ్లుగా చదవు అందించిన పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని డిమాండ్ చేశారు అదేవిధంగా విద్యార్థులకు గ్రామస్తులకు ఉపయోగపడే గ్రౌండ్ను అందరికి అందుబాటులో ఉంచాలని యాజమాన్యం దీనిని తాళాలు వేయడం సరికాదని దీనిపై అఖిలపక్ష సమావేశంలో చర్చిస్తామని ఆయన వివరించారు. **- యాట్ల నాగేశ్వరరావు, బిసి సేన నాయకులు**

సమస్యలపై సిఐటియు నిరంతర పోరాటం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ అన్నారు. గొల్లవిల్లిలో శనివారం సిఐటియు నాయకురాలు పి.బేబీగంగారత్నం అధ్యక్షతన మండల సిఐటియు మహాసభ నిర్వహించారు. సభకు దుర్గారావు విచ్చేసి మాట్లాడారు. అంగన్ వాడి, ఆశా, యాని మేటర్లు, మిడ్డే మిల్ వంటి స్కీమ్ వర్కర్లతో పాటు అసంఘటిత రంగం భవన నిర్మాణ కార్మికులు, కొబ్బరి ఇతర అనుబంధ కార్మికులు, హమాలీ, ఆటో, ట్రాన్స్ పోర్ట్ కార్మికుల తరపున రాజీలేని పోరాటాలను చేస్తోందని గుర్తు చేశారు.కరోనా సంక్షోభంలో పరిశ్రమల అవసరాలుకు కావలసిన కనీస సదుపాయాలు రాయితీలు కల్పించకపోవడంతో రాష్ట్రంలో అనేక చిన్న,మధ్య తరహా పరిశ్రమలు మూతపడ్డాయని దాని కారణంగా కార్మికుల రోడ్డున పడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక, రైతు హక్కులు కోసం సిఐటియు పోరాడుతుందని గుర్తు చేశారు. సంక్రాంతిరోజున స్కీమ్ వర్కర్స్ జీతాల ఇవ్వకుండా ఇబ్బందులకు గురుచేయడం బాధాకరమన్నారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరవు పాల్గొని సిఐటియు పోరాటాలకు వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా జొన్నాడ పద్మ, కార్యదర్శిగా పి.బేబిగంగారత్నం, కోశాధికారిగా కొంకి సుభాషిణి, పేరాబత్తుల మంగాదేవి, ఎం.బాలవేని, పొలమూరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా సలాది ముత్యాల రావు, ఆకుల వీరబాబు, మేకల బాలవేణి, ఉందుర్తి అంజలరావు లతోపాటు మరో ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న దుర్గారావు

సమస్యలపై 108 ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలో శనివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తమ సమస్యలు పరిష్కరించాలని 108 ఉద్యోగులు డిమాండ్ చేశారు. 108 కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ తమను ఏపీ అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ లో చేర్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి నెల సకాలంలో జీతాలు చెల్లించాలన్నారు. ఉద్యోగులపై పని భారం పడకుండా ఎనిమిది గంటల పనిమీద అని అమలు చేయాలని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులందరూ ప్రభుత్వం అధికారులు సానుకూలంగా స్పందించకపోతే సమ్మె నోటీసు ఇచ్చే అవకాశం ఉందని రాష్ట్ర వ్యాప్తంగా 108ఉద్యోగులు సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి 108 ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్, జయరాం, సత్య నారాయణ, చిట్టిబాబు, 108 ఉద్యోగులు పాల్గొన్నారు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న 108 ఉద్యోగులు

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

అండర్-17 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు గొల్లవిల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. వీరు కర్నూల్లో జరుగుతున్న పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో శనివారం వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఓలేటి సత్యవేణి, పాలకొల్లు ఉషారాణి, తిక్కిరెడ్డి కపా కీర్తన, పోతుల పవన్ కుమార్ లను సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ, హెచ్‌ఎం ఎల్. రాణి, పిఎంసి ఛైర్మన్ దోనిపాటి రమా వెంకటరమణ, పిడి గోలకోటి ఫణీంద్ర కుమార్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మామిడికుదురు తహశీల్దార్ సిహెచ్. నాగ లక్ష్మమ్మమ్మ అన్నారు. రాజమహేంద్రవరం శ్రీ చైతన్య టెక్నో స్కూలోంల సివిల్స్ బ్యాచ్ ద్వారా 9వతరగతి చదువుసున్న పసుపులేటి గుణ స్వాతిక్(అప్పనపల్లి)కేంద్ర ప్రభుత్వము.ప్రతిష్టాత్మకం గా ఇచే అవార్డుల పై ప్రాజెక్టు వర్క్‌ను శనివారం తహశీల్దార్ పరిశీలించారు. అనంతరం విద్యార్థిని సాత్విక్‌ను అభినందిచారు.

బీమా సొమ్ము అందజేత

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 20వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సత్యవాడ శ్రీను, కూచిబట్ల వెంకట సుబ్రహ్మణ్యం శర్మ కుటుంబాలను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శనివారం పరామర్శించారు. వారికి వైఎస్ఆర్ బీమా పథకంలో తక్షణ సహాయం రూ.10వేల చొప్పున అందజేసారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ మిగిలిన సొమ్మును బాధిత కుటుంబాల బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ అవుతుందన్నారు కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ గనిపే భూషణం, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న దొరబాబు తదితరులు

రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఏర్పాటు

ప్రజాశక్తి-రాజోలు

తాటిపాకలో ఏర్పాటు చేసిన రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ను తాటిపాక చాంబర్ ఆఫ్ కామర్సు అధ్యక్షుడు దొరబాబు శనివారం ప్రారంభించారు. తాటిపాక ప్రధాన రహదారి లో ఏర్పాటు చేసిన స్మార్ట్ పాయింట్ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. వినియోగదారులకు విక్రయించే ప్రతి వస్తువును నాణ్యతా ప్రమాణాలు పాటించాలని దొరబాబు అన్నారు. వస్తువుల ధరలు సామాన్యునికి సైతం అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్కింశెట్టి రత్నబాబు, లక్కింశెట్టి నానాజీ పలువురు పాల్గొన్నారు.

లీజుకు బస్టాండ్ ఖాళీ స్థలం

ప్రజాశక్తి-అమలాపురం

అంబాజీపేట బస్టాండ్ ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలాన్ని అద్దె ప్రాతిపదికన లీజుకు ఇచ్చేందుకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని అమలాపురం డిపో మేనేజర్ మూర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 సంవత్సరాల కాలపరిమితికి 0.56 ఎకరాల విస్తీర్ణం గల స్థలాన్ని లీజుకు ఎవ్వనున్నామని టెండర్లకు సంబంధించిన అప్లికేషన్స్ ఆర్టీసీ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని ఈ నెలాఖరులోపు సమర్పించాలని సూచించారు.

కార్టూ'నిజం'

కానిస్టేబుల్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో 18 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-అమలాపురం

పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం కోసం ఆదివారం నిర్వహించే ప్రాథమిక రాత పరీక్ష ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం నిర్వహిస్తారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 8716 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అవుతారని ఎస్పి కార్యాలయం తెలిపింది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్ష నిర్వహిస్తారు. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి పరీక్షా హాల్‌ల్లోకి అనుమతిస్తారు. పరీక్షా సమయానికి అనగా ఉదయం 10 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోనికి పరీక్ష రాసేందుకు అనుమతించబడదు. పరీక్ష రాసేందుకు వచ్చిన ప్రతి ఒక్క అభ్యర్థిని పూర్తిగా తనిఖీ చేసిన అనంతరం మాత్రమే పరీక్ష హాల్లోకి అనుమతిస్తారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లతో పాటు ఒక ఫోటో గుర్తింపు కార్డు బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్నులు మాత్రమే తీసుకురావాలి. ఏ విధమైన ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా హాల్ లోనికి అనుమతించరు. పరీక్ష రాసిన తర్వాత పరీక్ష సమయము ముగిసిన తర్వాతనే అభ్యర్థులను బయటకు పంపిస్తారు. పరీక్షలకు సంభందించి ఏ విధమైన అవకతవకలకు పాల్పడినా చట్టపరంగా కఠిన మైన చర్యలు తీసుకుంటారు. మహిళా అభ్యర్థులను చెకింగ్ చేసే నిమిత్తం తగిన మహిళా పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ప్రశాంత వాతావరణం లో అభ్యర్థులు అందరూ కేంద్రాలలో పరీక్ష రాసేందుకు తగిన భద్రతా పరమైన చర్యలు తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష నియమావళిని అనుసరించి పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, పరీక్షల నిర్వహణ సిబ్బంది ని మాత్రమే అనుమతిస్తారు. ఇతరులకులోనికి అనుమతించరు. అమలాపురం రూరల్ మండలం బట్లపాలెం బి వి సి ఇంజనీరింగ్ కళాశాల్లో ఆదివారం కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు నిర్వహించబోయే పరీక్షకు సంబంధించి డిఎస్‌పి మాధవరెడ్డి ఆధ్వర్యంలో రీజనల్ కోఆర్డినేటర్ బివిసి.ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జెవిజె.రామారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు పరీక్షకు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి పోలీస్ అధికారులకు పరీక్ష నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. **మామిడికుదురు** కానిస్టేబుల్ ఉద్యోగాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దీప్తి జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రం ముఖ్య నిర్వాహకుడు మోకా రంగారావు, పర్యవేక్షణ అధికారి అనురాగ్ తెలియజేశారు. స్థానిక కళాశాలలో వారు శనివారం ఏర్పాట్లు పర్యవేక్షణ చేసి.. అనంతరం ఇన్విజిలేటర్లతో సమావేశం అయ్యారు. వారికి పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు పరిశీలించినవారిలో నగరం ఎస్ఐ జానీబాషా, దీప్తి విద్యా సంస్థల ఛైర్మన్ డివివి.సత్యనారాయణ, అడబాల ఈశ్వరరావు, వి. కొండలరావు, బి. సజన తదితరులు ఉన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్‌పి మాధవరెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-మండపేట

గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జెడ్.మేడపాడు సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ అన్నారు. శనివారం జెడ్.మేడపాడు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. దళిత కులాలకుగాను సర్వేనెంబర్ 17 -1లో 94 సెంట్లు భూమిలో 50 సెంట్లు భూమి శ్మశానంనకు కేటాయించినట్లు రెవెన్యూ అధికారులు ఎ1 నోటీసు జారీ చేశారు. పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ 70 సంవత్సరాల నుంచి ఆ స్థలాన్ని సాగు చేసుకుం టున్నామని తద్వారా వచ్చిన ఆదాయాన్ని సంఘ అవసరాల నిమిత్తం వినియోగించుకుంటు న్నామన్నారు. ప్రస్తుతం తాము అంత్యక్రియలు జరుపుతున్న స్థలమునకు దగ్గరలోనే 34 సెంట్లు భూమి ఉన్నదని ఆభూమికి చేర్చి కొంత భూమి సేకరించి మాకు శ్మశానవాటికకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు దేవి నాయుడు, తోరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-అమలాపురం

వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇచ్చేలా నియమ నిబంధనుపై అవగాహన కల్పిం చేందుకై 34వ రోడ్డు భద్రతా వారో త్సవాలను నిర్వహిస్తున్నామని జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాపరావు తెలిపారు. శనివారం రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా అమలాపురం పట్టణంలో ఎర్ర వంతెన నుంచి-నల్ల వంతెన -గడియార స్తంభం మీదుగా ఆర్‌టిసి కాంప్లెక్స్ తిరిగి నల్లవంతెన వరకు రవాణా శాఖ అధికారులు పోలీసు అధికారులు బైక్ ర్యాలీ నిర్వహించి రహదారి భద్రత నిబంధనలు నియమావళిపై ప్ల కార్డులు ప్రదర్శించి పట్టణంలో పురజనులకు రహదారి భద్రతపై అవగాహన పెంపొందించారు కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ కాశీ విశ్వేశ్వరరావు రవికుమార్ డిఎస్‌పి మాధవరెడ్డి, సిఐ కొండలరావు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** ప్రమాదాల నివారణకు భద్రత నియమాలు తప్పక పాటించాలని సిఐ శివ గణేష్, ఎస్ఐ కోన అప్పారావు, ఎంవిఐ నాగేశ్వరరావు అన్నారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా మండపేట లారీ యూనియన్ అసోసియేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే వివిధ అంశాలపై సూచనలు సలహాలు అందజేశారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రూరల్ ఎస్ఐ శివకష్ణ అన్నారు. శనివారం రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ద్వారపూడి గ్రామంలో లారీ యూనియన్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అమలాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



మండపేటలో మాట్లాడుతున్న పోలీసులు

సారా రహిత గ్రామంగా చిన్న ద్వారపూడి

ప్రజాశక్తి-మండపేట

సారా రహిత గ్రామంగా చిన్న ద్వారపూడి గ్రామాన్ని ప్రకటించినట్లు స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రాంబాబు అన్నారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెలఖరునాటికి సారా లేకుండా చేయడమే లక్ష్యంగాపెట్టుకున్నామన్నారు. దీనికోసం ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ శివకష్ణ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఊడుగులమ్మ తీర్థం

ప్రజాశక్తి - ఆలమూరు

మోదుకూరు గ్రామ దేవత ఊడుగులమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. కొత్తపేట ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ వారికి స్వాగతం పలికారు.

పొలంబడిలో రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-రామచంద్రపురం

రైతులు వరిచేలపై తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు జయరామలక్ష్మి ఎన్‌సత్యప్రసాద్‌లు శిక్షణ ఇచ్చారు. జగన్నాయకులపాలెంలో శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులు పంట చేలును పరిశీలించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

నేడు చిత్రకళా ప్రదర్శన

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ చిత్రకళాపరిషత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి చిత్రకళా ప్రదర్శన కార్యక్రమానికి అమలాపురం వేదిక కానుంది. ఆదివారం అమలాపురంలో ప్రారంభమైయ్యే చిత్రకళాపరిషత్ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించి పట్టణం సత్యసాయి కళ్యాణ మండపంలో ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తి చేశారు. ప్రముఖ చిత్రకారుల కుంచెనుండి జాలువారిన వందలాది చిత్రాలు ఈ ప్రదర్శనలో చూపరులకు కనువిందు చేయనున్నాయి. ప్రదర్శనలో ఉత్తమ చిత్రాలుగా ఎంపికైన వారికి నగదు బహుమతితో పాటు అవార్డులు ప్రశంసా పత్రాలతో చిత్రకారులను సన్మానిస్తామని కోనసీమ చిత్రకళాపరిషత్తు వ్యవస్థాపక కార్యదర్శి కొరసాల సీతారామస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చిన్న తరహా పరిశ్రమల సందర్శన

ప్రజాశక్తి -మామిడికుదురు.

పెదపట్నంలంకలో చిన్న తరహా పరిశ్రమలను, సాయి లక్ష్మీ క్వాయర్ పరిశ్రమను, కోనసీమకోకోనట్ ఫార్మర్ ప్రొడ్యూ సర్ కంపెనీలను జాతీయ, రాష్ట్ర రైతు నాయకులు శనివారం సందర్శించారు. అనంతరం సమస్యలు అడిగితెలుసుకుని వాటి పరిస్కారానికి కషి చేస్తామన్నారు. కోనసీమకోకోనట్ ఫార్మ్‌సీ కంపెనీ ఛైర్మన్ వేగి వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమములో వంగపూడి శశి భూషణ్, నల్లా ప్రవీణ్, గణిసెట్టి అరవింద్, గోకర కొండ గంగన్నస్వామి తదితరులు పాలుగున్నారు.

క్రికెట్ కిట్ల అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

కాపు సంక్షేమ సేన రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బసవా చినబాబు ఆధ్వర్యంలో కూనవరం కెహెచ్ పేట జై భీమ్ యూత్ క్రికెట్ క్రీడాకారులకు శనివారం కిట్లు పంపిణీ చేశారు. క్రికెట్ కిట్లు నల్లా శ్రీధర్ సమకూర్చగా క్రికెట్ కిట్లను కాపు సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి బాబులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మేడిది శంకరం, జిల్లా అధ్యక్షులు తిక్కా శేషుబాబు, యువత అధ్యక్షుడు డిఎస్ఎన్ కుమార్, అధికార ప్రతినిధి కడియం సందీప్ లు క్రీడాకారులకు అందజేశారు

సత్యసాగర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-కొత్తపేట

కొత్తపేట సంక్రాంతి ఉత్సవాల్లో ప్రమాదానికి గురై అమలాపురం సంజీవని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొత్తపేట గ్రామానికి చెందిన చోదపనిది సత్యసాగర్ ను కొత్తపేట సంక్రాంతి ఉత్సవ కమిటీ వారు పరామర్శించారు. బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఆదుకుంటామని తమ వంతు సహాయం అందిస్తామని తెలియజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు కనకాల నాగన్న ముద్రగడ సుబ్బారావు తదితరులు పరామర్శించారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు ఎంపిపి పాఠశాల్లో విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు శనివారం నిర్వహించారు. అలాగే దష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులకు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కంటి వైద్యులు పి.శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు వి.వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, సచివాలయ ఏఎన్ఎంలు రాణి, ప్రియదర్శిని, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

'కాట్' ఒలింపియాడ్ సంస్థ నిర్వహించిన రెండవ దశ పోటీ పరీక్షల్లో తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ సి బ్యాచ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి నగదు పురస్కారాలతో పాటు బంగారు పతాకాలు సొంతం చేసుకున్నట్లు స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన స భ నిర్వహించారు.

నూరుశాతం పన్ను వసూలే లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

ఈ నెలాఖరువు నాటికి నూరు శాతం లక్ష్యంగా ఇంటి పన్ను, నీటి పన్ను, పంచాయితీకి చెందిన వివిధ పన్నులను వసూలు చేయాలని ఇఒపిఆర్‌డి సిఆర్‌సి.రాజకుమార్ కార్యదర్శులకు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయన కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా నూరు శాతం పన్ను వసూలు చేసిన గుమ్మిలేరు కార్యదర్శి డి.సుబ్బారావును, మూలస్థానం కార్యదర్శి పి.రాజును అభినందించారు. అలాగే మిగిలిన గ్రామాలు నూరు శాతం ఈ నెల ఆఖరుకు వసూలు చేయాలన్నారు. అలాగే కార్యదర్శులు అడిగిన పలు అంశాలపై సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సంజీవరెడ్డి, శ్యామ్ సుందర్, సుబ్బారావు, మోక్షంజలి, రేణుక, సుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

జగనన్న హౌసింగ్ లే ఔట్ లోని గహాల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని హౌసింగ్ డిఇ జిఎస్‌ప్రసాద్, ఎంపిడిఒ కె.జాన్ లింకన్ అన్నారు. ఎర్ర కాలనీలో ప్రభుత్వం ద్వారా నిర్మితమవుతున్న గహాలను శనివారం వారు పరిశీలించారు. ముందుగా గహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నందు లబ్దిదారులకు అవగాహన కొరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్లు వివిఎన్.ప్రసాద్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-అమలాపురం

అంతర్ జిల్లా దొంగల ముఠాను అమలాపురం పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిఎస్‌పి వై.మాధవరెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. రాజమహేంద్రవరానికి చెందిన ఒక మైనర్‌తో సహా నలుగురు సభ్యులున్న ముఠాను అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల నుంచి రూ.7,74,500 విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 56 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కేజీల వెండి వస్తువులు, రెండు బైకులు, రూ.20 వేల నగదు ఉందన్నారు. కేసు ఛేదించిన అమలాపురం పట్టణ సిఐ సిహెచ్.కొండలరావు, అమలాపురం సిసిఎస్ సిఐ గోవిందరాజులు, ఎస్ఐ బి.ప్రభాకరరావు పోలీసు సిబ్బందిని ఎస్‌పి సుధీర్‌కుమార్ రెడ్డి, డిఎస్‌పి మాధవరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ట్రాన్స్ జెండర్ బలవన్మరణం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ప్రేమించిన వ్యక్తి మరో వ్యక్తితో చనువుగా ఉంటున్నాడన్న కారణంతో స్థానిక సింహాచలం నగర్‌కు చెందిన ట్రాన్స్ జెండర్ ఆత్మహత్యకు పాల్పడింది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింహాచలం నగర్‌లో నివాసముంటున్న ట్రాన్స్ జెండర్ మోర్త ప్రణీత(29) అదే ప్రాంతానికి చెందిన పట్టా శ్రీను కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల పట్టా శ్రీను మరో ట్రాన్స్ జెండర్‌తో చనువుగా ఉంటున్నాడని తెలిసి ప్రణీత ఫోన్లో నిలదీసింది. దీంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మనస్తాపం చెందిన ప్రణీత ఈ నెల 19న పురుగుమందు తాగింది. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందింది.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం గ్రామానికి చెందిన బసవ రాజు సుబ్రహ్మణ్యం(38) తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన అతని తల్లి పోలీసులకు సమాచారం ఇచ్చింది. ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

మనస్థాపంతో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన యర్రవరానికి చెందిన వీరవెంకట్రావు(32) శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు యర్రవరం గ్రామానికి చెందిన వీరవెంకట్రావు మద్యానికి భానిసయ్యాడు. దీంతో అతని భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. మనస్థాపానికి గురైన వెంకట్రావు ఈనెల 20న విషం తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.రామకృష్ణ తెలిపారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ క్రైం

కాకినాడ జిల్లాలో వివిధ చోట్ల మోటార్ బైక్‌ల దొంగతనాలు పాల్పడుతున్న ఒక ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.16 లక్షల విలువైన 40 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. కాకినాడ ఎస్‌పి ఎంజరవీంద్రనాథ్‌బాబు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.కాకినాడ క్రైం డిఎస్‌పి రాంబాబు బృంతం ఈనెల 20న ఆరుగురిని అరెస్ట్ చేసిందన్నారు. చెడు అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో ఏడాదిగా వీరు బైకులను దొంగిలిస్తున్నారన్నారు. ఆరుగురిలో ఒక నిందితుడు కరప మండలం నడకుదురుకు చెందిన పట్టా హరీష్ 2017 నుంచి బైకు చోరీలకు పాల్పడుతున్నాడన్నారు. కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్లాడని తెలిపారు. రామచంద్రపురానికి చెందిన షాజహాన్‌ను అరెస్ట్ చేసి రూ.50 వేల విలువచేసే 10 సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.

ఎంఎల్ఎ రాజా, చందనలను సత్కరిస్తున్న తాడాల, విష్ణు తదితరులు

వైసిపి జెఎస్‌సి కడియం ఇన్‌ఛార్జిగా తాడాల

ప్రజాశక్తి - కడియం

వైసిపి జెఎస్‌సి కడియం మండలం ఇన్‌ఛార్జిగా తాడాల చక్రవర్తి నియమితులయ్యారు. రాష్ట్ర జెఎస్‌సి కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, హోం మంత్రి తానేటి వనిత, వైసిపి జిల్లా అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్, అనపర్తి, గోపాలపురం, నిడదవోలు ఎంఎల్ఎలు, వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినెటర్ చందన నాగేశ్వరరావు తదితరులు రాజమహేంద్రవరం ఆర్ అండ్ బి అతిథిగృహంలో జరిగిన జిల్లా స్థాయి పార్టీ సమావేశంలో తాడాల పేరును ప్రకటించారు. గత ఎన్నికల్లో కడియం మండల బూత్ కన్వీనర్‌గా కొనసాగిన తాడాలను ప్రస్తుతం ఎన్నికల కమిటీలో మండల ఇన్‌ఛార్జిగా నియమించారు. గృహ సారథులను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. అలానే వేరే మండల జెఎస్‌సి కొంతమూరుకు చెందిన తాడికొండ విష్ణు అర్జున్ వార్డుల అధ్యక్షులుగా రాజమౌళి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాజా, కో-ఆర్డినెటర్ చందనలను తాడాల చక్రవర్తి, విష్ణు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. జెఎస్‌సి చైర్మన్ ప్రతాప రెడ్డి సత్కరించి పూల మొక్కను అందించారు.

సంకల్పం ఉంటే ఛాంపియన్ కావొచ్చు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఏదైనా రంగంలో ఛాంపియన్ కావాలని గట్టిగా సంకల్పిస్తే వారు ఛాంపియన్లుగా నిలుస్తారని ఆసియా ఖండం స్ట్రాంగ్ మెన్ వరల్డ్ గిన్నిస్ రికార్డు పొందిన మనోజ్‌కుమార్ చోప్రా పిలుపునిచ్చారు. మాధవపట్నం మార్గద్ హైస్కూల్లో ప్రత్యేక మోటివేషన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆసియా ఖండం నుంచే బలవంతుడైన వ్యక్తిగా గిన్నిస్ రికార్డు కెక్కిన మనోజ్‌కుమార్ చోప్రా తన బలంతో పాటు తన ప్రదర్శనలు ఇచ్చారు. 1,000 పేజీలు గల పుస్తకాల బండిలను సగానికి చించివేసి, వంట గదిలో ఉపయోగించే నాన్ స్టిక్ పాన్‌ను దోశ మాదిరిగా చేతులతో మడత పెట్టి, సాఫ్ట్ బాల్ క్రీడకు ఉపయోగించే బ్యాట్‌ను అమాంతంగా రెండు ముక్కలుగా విరిచి, బీరు బోటిలను అరచేతితో మూతిపై కొట్టడం వంటి విన్యాసాలు ప్రయోగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 55 దేశాల్లో ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి విన్యాసాలను ఇంటి వద్ద ప్రయత్నించరాదన్నారు. అనుభవజ్ఞులైన కోచ్ సమక్షంలోనే వీటిని ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ రిచర్డ్ ఫెన్నర్, రెవరెండ్ కృష్ణరావ్, బిషప్ సిఫినస్ తదితరులు పాల్గొన్నారు. మనోజ్ కుమార్ చోప్రాను పాఠశాల డైరెక్టర్ వల్లూరి నోవాహు, ప్రిన్సిపల్ స్వర్ణమంజుల ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మినిస్టర్ డైరెక్టర్ రెవరెండ్ డాక్టర్ కటకం రాజేష్‌బాబు, జగ్గంపేటకు చెందిన రెవరెండ్ జాన్ డానియెల్, పాఠశాల ఆధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

అట్టపెట్టెలను అవలీలగా వంచేస్తున్న మనోజ్‌కుమార్‌చోప్రా

ఊపందుకుంటున్న ఉద్యమాలు

గోదారి గలగలలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లాలో ఉద్యమాలు ఒకొక్కటిగా ఊపందుకుంటున్నాయి. రాష్ట్రంలో జరిగిన కార్మిక, కర్షక, అభ్యుదయ ప్రజా ఉద్యమాల్లో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ జరిగిన ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైనవి కోకొల్లలు. అదే ఒరవడిని కొనసాగించేందుకు ప్రజాస్వామ్య వాదులు, ప్రగతిశీల శక్తులు సన్నద్ధమవుతున్నారు. ఎపి పేపరు మిల్లు యాజమాన్యం పరంపర-2 పేరుతో అక్రమాలకు తెరలేపిన విషయం విధితమే. కొన్నేళ్లుగా కార్మికులకు రావల్సిన అగ్రిమెంట్, ఇతర హక్కులను సైతం అమలు చేయకపోవటంతో మిల్లులోని 8 కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి సమరశంఖం పూరించాయి. ఈ ఆందోళనలకు అధికార పార్టీతో పాటు, ప్రతిపక్ష పార్టీల ప్రతినిధులు సైతం పాల్గొని మద్దతు ప్రకటించారు. ఓవైపు అధికార యంత్రాంగం యాజమాన్యంతో చర్చలు జరుపుతున్నప్పటికీ యాజమాన్యం మరింత దూకుడుగా వ్యవహరిస్తుందనే విమర్శలు విన్పిస్తున్నాయి. కొత్త అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు జారీ చేయటమే దీనికి కారణం. అక్రమాలు జరిగాయంటూ ఆందోళనలు జరుగుతున్నప్పటికీ పేపరు మిల్లు యాజమాన్యం మొండిగా వ్యవహరించడం వెనుక ఎవరున్నారనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. జిల్లా వ్యాప్తంగా రాజకీయంగానూ చర్చనీయాంశమవుతోంది.

ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కోసం...

వామపక్ష పార్టీలు, దళిత సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటి సాధించుకున్న ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ కొనసాగింపునకు జిల్లా వ్యాప్త ఉద్యమానికి రంగం సిద్ధమవుతోంది. కెవిపిఎస్ ఆధ్వర్యంలో 2013లో జిల్లాలో విశాల పోరాటం జరిగిన విషయం విధితమే. సబ్‌ప్లాన్ గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరో సారి ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయటంతో పాటు, ప్రత్యక్ష ఆందోళనలు జరిగాయి. అదే విధంగా దళిత సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయి. ఈ సమావేశాల్లో జిల్లాలోని దళిత, అభ్యుదయ, ప్రజాస్వామ్య వాదులతో పాటు వామపక్ష పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాల ప్రతినిధులు భాగస్వాములవుతున్నాయి. గడిచిన పదేళ్లలో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు చేసిన దుర్వినియోగంపైనా చర్చ నడుస్తోంది. దుర్వినియోగమైన నిధులు సాధించుకోవటంతో పాటు సబ్‌ప్లాన్ కొనసాగింపే లక్ష్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నెల 23తో గడువు ముగియటంతో ప్రభుత్వ వైఖరి వెల్లడించాల్సి ఉంది. దళితులు, గిరిజనుల ఆకాంక్షలకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లయితే రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు దళిత, గిరిజన సంఘాల నాయకులు, ప్రజాస్వామ్య వాదులు హెచ్చరిస్తున్నారు.

హెచ్చరికలు పటాపంచలు

జూదాలు, కోడిపందేలను నిర్వహించరాదని, నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు చేసిన హెచ్చరికలు పండుగనాటికి పటాపంచలయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోడి పందేలు ఎప్పటిలానే విస్తృతంగా జరిగాయి. ఈ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులే ప్రారంభించడం పలు విమర్శలకు దారి తీసింది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన పోలీసులు ఎప్పటిలానే ప్రేక్షకపాత్ర పోషించారు. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.300 కోట్ల వరకూ చేతులు మారాయి. అయితే గతంతో పోల్చితే కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొంత మేర పందేలు తగ్గాయి. కాకినాడ జిల్లాలో మాత్రం యథావిధిగా కొనసాగాయి.

వైసిపి హయాంలో సామాన్యుల బతుకు దుర్భరం

సామర్లకోట రూరల్ చంద్రంపాలెంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్, కాకినాడ, కరప

వైసిపి పాలనలో సామాన్యుల బతుకు దుర్భరంగా మారిందని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. శనివారం సామర్లకోట మండలం చంద్రంపాలెంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే చంద్రబాబును సిఎంను చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇవి పోవాలంటే టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.రామారావు, ఎ.శ్రీహరిరావు, టి.అచ్యుతరామయ్య, బాబ్జి తదితరులు పాల్గొన్నారు. కాకినాడలోని 44, 46వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తెలుపుతూ స్థానిక ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు డివిజన్లో నెలకొన్న పలు సమస్యలను కొండబాబుకు తెలిపారు. కొండబాబు మాట్లాడుతూ వైసిపి హయాంలో అన్ని ధరలూ ఆకాశాన్నంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జె-ట్యాక్స్‌లు చెల్లించలేక వ్యాపార సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వీరు, పి.రాజు, సిహెచ్.రవి, జి.చిన్న, కె.అప్పారావు, టి.వెంకటలక్ష్మి, జె.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కరప మండలం పాతర్లగడలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి బుంగా సింహాద్రి, మాజీ ఎంపిపి జి.శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చొల్లంగి తీర్థం

చొల్లంగిలో యాత్రికుల కోలాహలం

ప్రజాశక్తి - తాళ్లరేవు, కరప

తాళ్లరేవు, కరప మండలాల్లో జరిగిన చొల్లంగి తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. తాళ్లరేవు మండలం చొల్లంగిలో మేళతాళాలతో అప్పన్న ఎద్దుల ఊరేగింపు జరిగింది. మహిళలు గరగలను ఎత్తుకుని సంగమేశ్వరుని దర్శనానికి తరలి వెళ్లారు. చొల్లంగి ఆంజనేయస్వామి ఆలయంలో ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరప మండలం ఉప్పలంక మొండి చోల్లంగి రేవు వద్ద, చోల్లంగి అమావాస్య తీర్థానికి యాత్రికులు పోటెత్తారు. ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట జడ్‌పిటిసి సభ్యులు యాళ్ల సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి, నాయకులు సత్తిబాబు ఉన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.బాబూరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. సర్పంచ్ బొమ్మిడి నమోమి ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు.

కానిస్టేబుల్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కాకినాడ

హాజరైన సిబ్బంది(ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఎస్‌పి రవీంద్రనాథ్‌బాబు

కాకినాడ జిల్లాలో ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎస్‌పి ఎం.రవీంద్రనాథ్‌బాబు తెలిపారు. శనివారం జెఎన్‌టియుకె అలూమినీ ఆడిటోరియంలో పోలీసు అధికారులకు, సిబ్బందితో ఈ మేరకు సమావేశాన్ని నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడుతూ అభ్యర్థులు ఉదయం 9గంటల్లోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 10 గంటల తరువాత ఒక్క నిముషం ఆలస్యమైనా లోనికి అనుమతించబోమన్నారు. మధ్యాహ్నం 1గంట తరువాతే అభ్యర్థులను పరీక్ష కేంద్రం నుంచి బయటకు అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదన్నారు. హాల్ టికెట్‌తో పాటు ఒక ఒరిజినల్ ఫొటో గుర్తింపు కార్డు, పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను మాత్రమే తీసుకురావాలన్నారు. అభ్యర్థులు అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలకు దగ్గరలో గల జిరాక్స్ షాపులు, ఇంట ర్నెట్ సెంటర్లను మూసివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్‌పి పి.శ్రీనివాస్, డిఎస్‌పి పి.మురళీకృష్ణారెడ్డి, ఎస్‌బి డిఎస్‌పి ఎం.అంబికా ప్రసాద్, క్రైం డిఎస్‌పి ఎస్.రాంబాబు, ఎఆర్ డిఎస్‌పి వెంకట అప్పారావు, సర్పవరం ఎస్ఐ ఎ.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్దాపురం మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పోలీసులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ఈ పరీక్షలకు సంబంధించి 4 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సూరంపాలెం ఆదిత్య, ప్రగతి కళాశాలలు, పెద్దాపురంలోని మహారాణి కళాశాల, దివిలి కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అడిషనల్ ఎస్‌పి సత్యనారాయణ, డిఎస్‌పి మొగిలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకూ...

ప్రజాశక్తి - తాళ్లరేవు

కరపత్రాలను అందిస్తున్న ఎంఎల్ఎ పొన్నాడ సతీష్‌కుమార్

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ తెలిపారు. ఉప్పంగలలో 2వ రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ శనివారం నిర్వహించారు. ఎంపిపి రాయుడు సునీత, స్థానిక సర్పంచ్ శాఖ శంకరుడు, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు రూ. 29 లక్షల ఒఎన్‌జిసి సిఎస్‌ఆర్ నిధులతో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆయన వెంట లచ్చిపాలెం సొసైటీ చైర్మన్ దవులూరి శ్రీరామచంద్రమూర్తి, వైస్ ఎంపిపి దూళిపూడి నాగేంద్రప్రసాద్, కె.నాగరాజు, ఇంజరం సర్పంచ్ ఎం.శివరామప్రసాద్, పి. రత్నకుమారి, ఎస్.దాసు, కె.వెంకట్, కె.మాతరాజు, డి.జగదీశ్వరరావు, డి.పండు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒను విమర్శిస్తే సహించబోము

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

డబ్బై ఏళ్ల చరిత్ర గల ఎపిఎన్‌జిఒ సంఘాన్ని విమర్శిస్తే సహించేది లేదని సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుద్దాటి రామ్మోహన్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం కాకినాడలోని ఎపి ఎన్‌జిఒ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎన్‌జిఒ నాయకులు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలపై పోరాడకుండా స్వార్థ ప్రయోజనాల కోసం మిగిలిన సంఘాలను విమర్శించడం సరికాదని కెఆర్ సూర్య నారాయణకు సూచించారు. ఉద్యోగుల డిమాండ్ల సాధనకు, సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే ఎపిఎన్‌జిఒను విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, పద్మ మీనాక్షి, ఎం.వెంకటేశ్వరరావు, ఎస్.చంద్రరావు, కెవిఎన్.ప్రసాద్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని వడ్లమూర జడ్‌పి హైస్కూల్లో 2వ విడత నాడు- నేడు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీరరాఘవరావు శనివారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ పనులు పూర్తి కావడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రసాదరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

సారా కాస్తే కఠిన చర్యలు

గండేపల్లి : సారా తయారీ చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఇబి అడిషనల్ ఎస్‌పి పి. సోమశేఖర్ హెచ్చరించారు. శనివారం రంగంపేట ఎస్ఐ టి.రామకష్ణ ఆధ్వర్యంలో జరిగిన దాడుల్లో అడిషనల్ ఎస్‌పి పిట్ట సోమశేఖర్, సీఐ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 40మంది సిబ్బందితో ఈ దాడులు నిర్వహించేందుకు చర్యలు చేపట్టమన్నారు

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఇళ్ల నిర్మాణాల వేగవంతానికి కాంట్రాక్టర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం నగరపాలక సంస్థ, గృహ నిర్మాణశాఖ, మెప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లుతో సమీక్షించారు. కొమరగిరి లేఅవుట్‌లో ఇళు నిర్మించుకునే లబ్ధిదారులకు స్థానికంగా ఉపాధి అవకాశాలతో పాటు, లేఅవుట్‌లో సకల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మరింత వేగవంతమయ్యేలా ఆయా శాఖలు కాంట్రాక్టర్లకు తోడ్పాటును అందించాలన్నారు. టిడ్కోకు సంబంధించిన లబ్ధిదారుల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లబ్ధిదారుల వాటా ఇప్పటికే అందుబాటులో ఉన్నందున పనులను వేగవంతం చేయాలన్నారు.

CHANGE OF NAME

I, KISHORE DEESHITA JAIN D/o KISHORE KUMAR(Old Name) Bearing Passport No.**K2587535** resident of D.No.8-16-16, Vankayala Vari Street, Rajamahendravaram Urban, East Godavari District. (A.P) Shall henceforth be known as **TARUN DEEKSHITA JAIN W/o TARUN VIJAY JAIN** (New Name)

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 294/2020 in A.S. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,

4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 294/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 292/2020 in A.S. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,

4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 292/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 295/2020 in A.S. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,

4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 295/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

అప్పీల్ నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

A.S. No. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు ...అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్

To,

7వ రెస్పాండెంట్ :

వీరవల్లి లక్ష్మీప్రియ, W/o. రామభద్రరావు వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు

కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 293/2020 in A.S. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,

4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 293/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 232/2017; A.S. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు

...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,

7వ రెస్పాండెంట్ :

వీరవల్లి లక్ష్మీప్రియ, W/o. రామభద్రరావు వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 232/2017లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు

కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

నోటీసు

మహారాజశ్రీ కాకినాడ 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

I.A. 291/2020 in A.S. 74/2017

Between:

వెలుగుబంటి సత్యారావు...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

మర్రెడ్డి సత్యనారాయణ (Died) అండ్ అదర్స్

...రెస్పాండెంట్స్ / రెస్పాండెంట్స్

To,

4వ రెస్పాండెంట్ : **మోకన సూర్యనారాయణ,** S/o.రాముడు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, డో.నెం. 3-156, హరిజనపేట, జగన్నాధగిరి, కాజులూరు మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

7వ రెస్పాండెంట్ : **వీరవల్లి లక్ష్మీప్రియ,** W/o. రామభద్రరావు, వయస్సు 38 సం॥లు, R/o. ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ JCJC లిమిట్స్.

పై నెంబరు అప్పీల్‌లో అప్పిలెంట్ దాఖలు చేసుకున్న I.A. 291/2020లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2023వ** తేదీన పై కోర్టువారి ఎదుట **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి తమ ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి)

కముజు శ్రీనివాసరావు, కె. లోవరాజు

కాకినాడ. ది. 20-1-2023 అడ్వకేట్స్, కాకినాడ

బహిరంగ ప్రకటన

రాజమండ్రి, జాంపేట నివాసస్తులైన **సయ్యద్ గౌస్ మొహిద్దీన్,** అడ్వకేట్ & నోటరీ గారి భార్య **చానున్నీస బేగం** జారీ చేస్తున్న బహిరంగ ప్రకటన.

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట గ్రామ నివాసస్తులైన పఠాన్ అహ్మదున్నీస బేగం, పఠాన్ ఖాన్ అబ్దుల్ ఖాదర్ (లేట్) గార్లు నాకు తల్లితండ్రులై యున్నారు. నా తండ్రి జీవిత కాలములో కొత్తపేట గ్రామము కళానగర్ నందు అసెస్మెంట్ నెం.2199 స్థలము తన పిత్రాజీతపు ఆదాయముతో కొని నా తల్లి పేరున రిజిస్టర్ చేయించి తన పిత్రాజితపు ఆదాయముతో మా తండ్రి గారు డో.నెం.7-210 గల ఇల్లు నిర్మాణము జరపి అభివృధి పరిచినారు సదరు ఆస్థి మా కుటుంబము యొక్క ఉమ్మడి ఆస్థి అయి ఉన్నది నా తల్లి, మరియూ నా అక్కా తమ్ముళ్ళు అయిన పఠాన్ బీబీ అలిమున్నీసా బేగం పఠాన్ నూర్ అలీ ఖాన్, పఠాన్ దావూద్ అలీ మీరా, పఠాన్ హమీద్ బడే షామ్ అనే బాజీ ఏకమై మా ఉమ్మడి ఆస్థిని హైదరాబాదు నివాసస్తులైన నూరూల్లా షరీఫ్ గారికి 2018లో విక్రయించినట్లు రిజిస్టర్ దస్తావేజు నెం.2486/2018గా సృష్టించడమైనది. సదరు విక్రయము చెల్లదని సదరు ఆస్థినందు నాకుసహితము వాటా ఉన్నదని కొత్తపేట గ్రామములో గౌరవనీయులైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో దావా నెం. 213/2022 ఐ.ఏ.నెం.1/2022 దాఖలు పరిచినాను.

నా తండ్రి గారికి పలివెల గ్రామము నందుగల శ్రీఉమా కొప్పులింగేశ్వర స్వామి రైస్మిల్ నందు వాటా గలదు. సదరు నా తండ్రి గారి వాటానందు నాకు సహితము వాటా గలదు. సదరు నా తండ్రి గారికి గల ఆస్థులయందు నా ప్రమేయము లేకుండా ఎలాంటి విక్రయాలు చేసిననూ కొన్నవారు నష్టపోదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపచడమైనది.

ఇట్లు

చానున్నీస బేగం